

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...


శనివారం,6 డిశంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


# ఇంజనీరింగ్ విద్య నాణ్యతేదీ 'గురు'..?

## కళ్లు చెదిరే ఫీజులు..







- జేఎన్టీయూకే పాలనలో ఇంజనీరింగ్ కళాశాలల తీరు అద్వాన్నం
- యాజమాన్యాలతో కలిసి దందా
- విద్యార్థులకు కనీస సదుపాయాలు లేక సతమతం
- అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు లేక గాడి తప్పుతున్న విద్యార్థుల భవిష్యత్తు
- కానరాని పర్యవేక్షణ !
- ప్రతిభకు పరీక్ష 'ఫీజులేనా'? ప్రైవేట్ కాలేజీల దందాపై విద్యార్థుల ఆవేదన

ఉన్నత విద్యలో అత్యంత కీలకమైన ఇంజనీరింగ్ కోర్సులు నేడు అధిక ఫీజుల వసూలుకు, నాణ్యత లేని బోధనకు కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల వార్షిక ఫీజులు చెల్లించినా,విద్యార్థులకు ఆశించిన ప్రమాణాలలో విద్య అందడం లేదనేది తల్లిదండ్రుల ప్రధాన ఆందోళన. ఎందరో విద్యార్థులకు బీటెక్ పట్టా చేతిలో ఉన్నా ప్రమాణాలు లేని కళాశాలలో చదివిన కారణంగా నెగ్గుకు రాలేకపోతున్నారు. అరకొర ప్రొఫెసర్లు, మౌలిక వసతుల లేమి ఇంజనీరింగ్ విద్యార్థులకు శాపంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాలల ప్రమాణాలు, బోధన సిబ్బంది, మెరుగైన ల్యాబ్ లు, గ్రంధాలయాలు నాణ్యతతో మెరుగుపరిస్తేనే ఆధునిక పారిశ్రామిక అవసరాలను తీర్చగల మానవ వనరులను సృష్టించగలమని మేధావులు నిపుణులు మొత్తుకుంటున్నారు. కాకినాడ జేఎన్టీయూకే అనుబంధంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో దౌర్భాగ్య పరిస్థితులపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన నిష్పక్షపాత పరిశోధనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్

- ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలో బేతెస్థా ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిసెంబర్ మొదటి శుక్రవారం క్రిస్మస్ పర్వదినాలు,వేడుకలుబేతెస్థాలోనిర్వహించుకోవడం సంతోషదాయకమని ఆయన అన్నారు. రెవ.విశ్వాసరావు, వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పలు దశాబ్దాలుగా ఈ వేడుకలు జరగడం, తాను క్రమం తప్పకుండా హాజరవ్వడంజరుగుతుందన్నారు.ప్రభువును నమ్ముకున్న వారందరికీ మన ప్రాంతంలో బేతెస్థా ప్రార్థన మందిరం జెరూసలేం లా విలసిల్లుతుందన్నారు. ప్రపంచానికి ఏసు ప్రభువు ప్రేమమార్గం చూపారని, మనం ఎదుటివారికి సేవచేస్తే

- తరువాయి 2లో..

## వ్యాపార మెలుకువలతో మహిళలు ముందడుగు వేయాలి

- కలెక్టర్ మహేష్ కుమార్
- నార్కెడిమిల్లిలో పచ్చళ్ళ తయారీ కేంద్రం సందర్శన





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కుటీర పరిశ్రమల ద్వారా ఆర్థిక స్వాలం మన దిశగా అడుగులు వేస్తున్న డ్వాక్రా మహిళలు వ్యాపార మెళు కువలతో మరింతగా రాణించాలని కోనసీమ జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్‌కుమార్ అన్నారు.శుక్రవారం ఆత్రేయపురం మండలం నార్కెడి మిల్లి గ్రామంలో 11డ్వాక్రా సంఘాల మహిళలు సంఘ సంఘటితంగా నిర్వహిస్తున్న పచ్చల తయారీ కేంద్రాన్ని పరిశీలించి పచ్చళ్ళ తయారీ తదితర అంశాలపై డ్వాక్రా మహిళలతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు పేదరిక నిర్మూలన పథకాలను వినియోగించుకుని సంఘటితశక్తితో ప్రజాప్రియ పచ్చళ్ళ తయారీ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా నిర్వహించి లాభాలను ఆర్జించాలని మహిళలకు సూచించారు.సరఫరాదారులతో స్థిరమైన లావాదేవీలు నిర్వహిస్తూ పరిశ్రమను

- తరువాయి 2లో..

## అభ్యాస పద్ధతులపై అధ్యయనం అవసరమే

- తాళ్లపూడి మండలం అన్నదేవారపేట A.S.Z.P.P హైస్కూల్ ప్రత్యేక సమావేశం
- సృజనాత్మకత పెంపొందించేలా బోధన కొనసాగాలి : కలెక్టర్ కీర్తి చేకూరి



**తాళ్లపూడి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు నేర్చుకునే విధానంలో సాంకేతికత ఎంతవరకు ఉపయోగపడుతోంది, Assignmentsను మొబైల్‌లో చూసి కేవలం రాసేఅలవాటుతో నిజమైన అభ్యాసం జరుగుతోందా అనే అంశాలను ఉపాధ్యాయులు సమీక్షించాల్సిన అవసరంఉందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరిసూచించారు.శుక్రవారం అన్నదేవార పేట ఏఎస్‌జెడ్పీపీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె

- తరువాయి 2లో..

# ఇంజనీరింగ్ విద్య నాణ్యతేదీ 'గురు'..?కళ్లు చెదిరే ఫీజులు..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** సాంకేతికంగా, పారిశ్రామికంగా సమాజాన్ని పటిష్టం చేయడంలో ఇంజనీరింగ్‌ది కీలకపాత్ర. గత ఒకటిన్నర దశాబ్దాల కాలంలో బీటెక్ కళాశాలలు ఇప్పుడిముబ్బడిగా పెరగడం వల్ల పెద్ద సంఖ్యలో సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ఫీజు రియంబర్స్మెంట్ వంటివి అందుకు తోడ్పడ్డాయి. ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత లోపించడం, సరైన ఉద్యోగాలు దక్కకపోవడం వంటి కారణాలతో పాలపొంగులా వచ్చిన ఇంజనీరింగ్ విద్య అంతే చొప్పున చల్లారిపోతుందని, దీనికి బాధ్యత వహించాల్సింది జేఎన్టీయూకే లోని అధికార సిబ్బందేనని మేధావులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. గత సంవత్సరం చాలా కళాశాలల్లో పెద్ద సంఖ్యలో సీట్లు మిగిలిపోయాయి. రాష్ట్రమంతా ఇంచుమించు ఇదే పరిస్థితి నెలకొంది.లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలు మెరుగైన వసతులతో నాణ్యమైన ప్రొఫెసర్లతో విద్యను అందించాలనే కనీస ధర్మాన్ని మర్చిపోయి దందా సాగిస్తున్నారు. ఏఐసిటిఈ నుంచి ఆమోదం పొందినట్లుగా అదే విధంగా ఎన్‌బిఏ లేదా ఎన్ఏఏసి అక్రిడిటేషన్‌లు ఉన్నాయని పెద్దగా ఓదరగొడుతూ సరైన ప్రొఫెసర్లు లేని కళాశాలలో నాణ్యతలేని విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు. ఈవిధానం బేషరతుగా మారాల్సిందే...

**ఫీజుల పెంపుపై నియంత్రణ కొరవడిందా? :** ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతి మూడేళ్లకు ఒకసారి ఫీజుల సవరణ పేరిట ఇష్టారీతిన పెంపుదల ప్రతిపాదనలు ప్రభుత్వ నియంత్రణ మండలి (ఎఫ్‌ఆర్‌సి) కి సమర్పిస్తున్నాయి. అనేక కాలేజీలు ఇప్పటికే రూ.లక్ష దాటిన ఫీజులను రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షలకు పైగా పెంచాలని కోరుతున్నాయి. కొన్ని అగ్రశ్రేణి ప్రైవేట్ యూనివర్సిటీలు, డీమ్డ్ వర్సిటీలలో సీఎస్ఈ వంటి బ్రాంచ్‌లకు ఫీజు రూ.4 లక్షలు నుంచి రూ.8లక్షల వరకు చేరుకుంటోంది.

**నాణ్యతకు కొలమానం ఏది?.. :** ఫీజుల పెంపునకు కాలేజీ యాజమాన్యాలు మౌలిక వసతులు, అధునాతన కోర్సులు వంటి కారణాలు చూపుతున్నా, చాలా వరకు కళాశాలల్లో కనీస బోధనా ప్రమాణాలు లేవనేది బహిరంగ రహస్యం. కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన విద్యార్థుల నుంచి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ సరిగా అందదనే సాకుతో, ఒరిజినల్ సర్టిఫికెట్ల అడ్డం పెట్టుకుని లక్షల్లో వసూలు చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

**నాణ్యత గాలిలో దీపం :** జాతీయ స్థాయి ప్రమాణాలు (ఎన్ఐఆర్ఎఫ్, ఎన్ఏఏసి) ఉన్న కాలేజీలు గత సంవత్సరం నుంచి బాగా పెరిగిపోయాయి. అటువంటి కాలేజీలు తమ నాణ్యతను పెంచుకోవడానికి ఫీజులను పెంచాలని కోరుకోవడం ఒక ఎత్తయితే, నాసిరకం విద్య అందిస్తున్న కళాశాలలు సైతం అదే స్థాయిలో ఫీజులు పెంచడం గమనార్హం.

**ఫ్యాకల్టీ తీవ్ర కొరత :** ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రతి డిపార్ట్మెంట్లో తగినంత, అర్హత కలిగిన ఫ్యాకల్టీ లేకపోవడం. ఉన్నవారు కూడా పాత సిలబస్‌తో, నాణ్యత లేని బోధన అందించడాన్ని తనిఖీలతో మార్పు తీసుకురావలసిన జేఎన్టీయూకే అధికారులు తమ స్వలాభంతో కళ్ళు మూసుకుంటున్నారనేది అందరి నోట వస్తున్న మాట.

**ప్రాక్టికల్స్, ఇన్నోవేషన్ లోపం :** పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్, సరికొత్త టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వకపోవడం కూడా ఇంజనీరింగ్ విద్యార్థులకు శాపంగా మారుతుంది. అరకొర వసతులతో ప్రాక్టికల్స్ మాట ఎత్తకుండా ప్రొఫెసర్లు తమ నచ్చిన విద్యార్థికి నచ్చినట్లుగా మార్కులు వేస్తున్నారు. ఇది అత్యంత దౌర్భాగ్యకరమైన సంఘటనే.

తక్కువ ప్లేస్‌మెంట్లు : ఏటా లక్షల్లో ఇంజనీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తున్నా, క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఉద్యోగాలు దక్కించుకునేది కొద్దిమంది మాత్రమే. మిగతావారు చదివిన చదువుకు సంబంధం లేని ఉద్యోగాల కోసం మార్కెట్‌లో వెతుక్కోవాల్సిన పరిస్థితి వుంది. ఇంజనీరింగ్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థి నెలకు 20 వేల జీతానికి పనికి వెళ్లడం, అది చదివిన చదువుకి చేస్తున్న ఉద్యోగానికి సంబంధం లేకుండా ఉండడం కొసమేరుపు.

ఈ పరిస్థితి మార్చాలి..ప్రభుత్వ జోక్యం తప్పనిసరి : ఈ పరిస్థితిపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజులపై మరింత పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని డిమాండ్ చేస్తున్నారు.

నాణ్యత ఆధారిత ఫీజులు రావాలి : కళాశాలల్లో బోధన, మౌలిక వసతులు, విద్యార్థుల పురోగతి, ప్లేస్‌మెంట్‌ల వంటి నాణ్యతా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఫీజుల పెంపును నిర్ణయించాలని ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, అవి పూర్తిగా అమలు కావడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఆడిట్ నివేదికలపై అభ్యంతరం : ఫీజుల పెంపునకు ఆధారం అవుతున్న కాలేజీల ఆడిట్ నివేదికలపై ప్రభుత్వ అధికారులే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

ప్రైవేట్ కళాశాలలో దోపిడీని అరికట్టాలి : ఇంజనీరింగ్ విద్య కేవలం డబ్బులున్నవారికి మాత్రమే పరిమితం కాకుండా, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండాలి. ప్రైవేట్ కళాశాలల దోపిడీని అరికట్టి, విద్య నాణ్యతను మెరుగుపరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేదంటే, ఇంజనీరింగ్ చదువు ఆర్థిక భారంగా మారి, విద్యార్థులకు నిరాశే మిగిలి నిరుద్యోగులుగా తల్లిదండ్రులకు, సమాజానికి భారంగా మారతారు.

# అభ్యాస పద్ధతులపై అధ్యయనం అవసరమే

**మొదటిపేజీ తరువాయి**

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడారు. సెల్‌ఫోన్ వినియోగం వలన కంటిచూపుపై ప్రభావం, విద్యాఒత్తిడివంటి అంశాలను విద్యార్థులు వెల్లడించగా,ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలనుంచి నేర్చుకునే విధానంపై ప్రధానంగా దృష్టిపెట్టాలని సూచించారు.స్కూల్‌లో అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌ద్వారా విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణ ఆలోచనలను వెలికితీయాలని కలెక్టర్ అన్నారు. స్కూల్ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే సీజనల్ కూరగాయల పెంపకాన్ని పరిశీలించి, అటువంటి అవగాహన విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి కోసం జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి ఆధారిత శిక్షణలు, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు వివరించగా, మోటార్ మెకానిక్ షాప్‌లో విద్యార్థులకు ఇచ్చిన 10 రోజుల శిక్షణను కలెక్టర్ అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సెలర్లను స్కూల్లలో నియమించడం ద్వారా విద్యార్థుల విద్య, మానసిక సమస్యలను తెలుసుకొని తగిన మార్గదర్శకత అందిస్తున్నారని తెలిపారు. "ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీయడం మన సంయుక్త బాధ్యత. వారి భవిష్యత్ దిశ స్పష్టంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్ర విద్యాసంస్థలో మెగా మెడికల్ క్యాంప్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** శ్రీరామచంద్ర విద్యాసంస్థల్లో శుక్రవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పట్టణానికి చెందిన మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందించారు. మెగా పేరెంట్ మీట్ 3.0లో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి వైద్యులు పవన్‌కుమార్, శ్రావ్యలు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం పెద్దలు, వైద్యులు సూచించిన ఆరోగ్యసూత్రాలను విద్యార్థులు ఎల్లప్పుడు పాటించాలన్నారు. అలాగే తల్లితండ్రులు సైతం ఆరోగ్యకరమైన జీవన శైలిని చిన్నారులకు అలవాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లితండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై, విద్యార్థుల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో సీఏవో ఎం.ఉమ, హైస్కూల్ ప్రిన్సిపాల్ టి.హిమ బిందు, ప్రైమరీ ప్రిన్సిపాల్ ఎం.రాధిక, తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్య యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా PTM 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు



**గోపాలపురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెగా %అఖీ% 3.0 కార్యక్రమాన్ని గోపాలపురం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం ప్రిన్సిపాల్ జాన్సి దర్ అధ్యక్షతతో ఘనంగా నిర్వహించారు.

ఆత్మీయ సమావేశంలో విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని తమ యొక్క సందేశాలు సూచనలని తెలిపారని ప్రిన్సిపాల్ జాన్ పిడర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించామని ఆయన తెలిపారు. గత ఏడాది తో పోల్చితే ఈ ఏడాది మెరుగైన విద్యతోపాటు మేలైన వసతులు లభిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్

**మొదటిపేజీ తరువాయి**

వారు తిరిగి మనకు సేవ చేస్తారని, తోటి వారిని ప్రేమించాలని శాంతి, సహనం, మానవసేవే మాధవ సేవగా క్రీస్తు బోధనల ద్వారా తెలుస్తుందన్నారు. ఆ మార్గంలో రెవ. విశ్వాసరావు ఈ ప్రాంతంలో ప్రభువును నమ్ముకున్న కుటుంబాలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలిపారు. మనల్ని మనం గొప్పవారిగా భావించుకోవడం సరికాదని ఎంతతగ్గించబడతారో అంత హెచ్చింపబడ తారని ప్రభువు చెబుతారన్నారు.

ప్రభువు ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులతో నాలుగో సారి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవ చేసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ప్రార్థనా మందిరానికి వస్తున్న సమయంలో రహదారి దుస్థితిని పరిశీలించడం జరిగిందని తప్పకుండా రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపార మెళుకువలతో మహిళలు ముందడుగు వేయాలి

**మొదటిపేజీ తరువాయి**

లాభాపేక్ష దిశగా నిర్వహించాలని అన్నారు. పచ్చడి తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, సరైన పద్ధతులు, ప్రామాణిక రుచులతోపచ్చళ్ళుతయారు చేయాలన్నా రు. మహారాష్ట్ర, కర్ణాటక, గుంటూరు, చిత్తూరు, తమిళనాడు, తెలంగాణ తదితర ప్రాంతాలకు తరలించి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్యాకేజింగ్, లేబెలింగ్ నిర్వహణ, ఆకర్షణీయమైన లేబుల్స్ తయారీ తేదీ, గడువు తేదీ,పదార్థాలు, పోషక విలువలు, చట్ట ప్రకారం ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీల వినియోగం లాభనష్ట విశ్లేషణ, ఖర్చుల నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. స్థానిక రైతు బజార్లలో విక్రయాలు చేపట్టాలన్నారు.

కస్తమర్ల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ వ్యాపార వ్యాపార అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు. గిడ్డంగి నిల్వ నిర్వహణ, గ్రామీణ మహిళలకు ఉద్యోగావ కాశాలు,స్థిరమైన ఆదాయంతో ఆర్థిక స్వయంసమృద్ధిని సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, మండల డిప్యూటీ తహశీల్దార్ రామచంద్రమూర్తి, ఎస్ఐ ఎస్.రాము, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.భాను, ఏపీఎం గంగాధర్, గ్రామ రెవెన్యూ అధికారి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సేవ కూడా నేర్పించాలి

– డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యతోపాటు సేవా కార్యక్రమాల నిర్వహణ కూడా విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఎంత ఉందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా పి.ఆర్. బాలికోన్నత పాఠశాలను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం సందర్శించారు. హ్యాపీ స్కూల్ ప్రాజెక్టులో చేపడుతున్న అనేక విషయాలను ప్రాజెక్ట్ చైర్మన్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎస్.చిరంజీవి రెడ్డి వివరించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇంటర్నెట్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. పాఠశాల స్థాయిలో సేవా కార్యక్రమాలు పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదిగేందుకు దోహదపడుతుందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన చిరంజీవి రెడ్డి నేతృత్వంలో క్లబ్ సభ్యులందరూ సహకరించడం శుభ పరిణామం అని కొనియాడారు. విద్యార్థినులకు ఆరోగ్యపరంగా కూడా శ్రద్ధ తీసుకోవడం రోటరీ గోల్డ్ చేస్తున్న ఉత్తమమైన సేవగా అభినం దించారు. ప్రముఖ వైద్యులే క్లబ్ సారథ్యం వహించడం మరియు సభ్యులుగా కొనసాగడం ఈ హ్యాపీ స్కూల్ పిల్లలకు ఒక వరంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అభివర్ణించారు. తొలుతగా అందమైన గులాబీ మొక్కలను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నాటి వాటి పరిరక్షణ పట్ల విద్యార్థి నిలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ప్రాజెక్ట్ చైర్మన్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థినులకు అవసరమైన సైకిల్ స్టాండ్ నిర్మాణానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ముందుకు రావడమే కాక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించుకునేందుకు అవసరమైన వేదిక నిర్మాణానికి క్లబ్బు సీనియర్ సభ్యురాలు ఉషారాణి 5 వేల రూపాయలు విరాళాన్ని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు. విద్యార్థినులకు అవసరమైన కంప్యూటర్ను సీనియర్ సభ్యులు భూపేంద్ర డి ఫరెక్ అందజేయడం దానిని రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి చిరంజీవి రెడ్డి నేతృత్వంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ధన్యవాదాలు తెలుపుకున్నారు. అద్భుతమైన గ్రంథాలయం ఏర్పాటు కూడా చేశారని పిల్లలకు ఎంతో మేలు చేకూరుతోందని చెప్పారు. తొలుత పొట్టి శ్రీరాములు మరియు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి భక్తాంజలి ఘటించారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, అసిస్టెంట్ గవర్నర్ ఆపసాని కృష్ణకుమారి లను ఘనంగా సత్కరించి పూల మొక్కలను కానుక అందజేశారు. కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, మాజేటి పవన్, టేకుమోడీ సూర్యనారాయణ, నరహరిశెట్టి రవికృష్ణ, నల్లమిల్లి మాచారెడ్డి డాక్టర్ సతీష్, చలికాని సూర్యారావు, నేతి నాగేశ్వరరావు, లంక సాయిబాబు, డాక్టర్ పరశురామ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.వి.ఆర్.ఎస్.హెచ్.కె. వర్మ అన్నారు. శుక్రవారం వర్మ అధ్యక్షతన సంఘం 2వ కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకట్రావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘంలో చేర్చుకొ నుటకు సంఘం తీర్మానించడం జరిగింది. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు రేపాక వెంకటరావు, ప్రధాన కార్యదర్శి డొక్కా రాజు, గౌరవ అధ్యక్షులు సలాది సాయి సత్యనారాయణ, మీడియా ప్రతినిధి ములంపాక శ్రీనివాసరావు,కోశాధికారి జి.వి.బి.ఎన్.త్రినాథ్, ఉపాధ్య క్షులు కె.కిషోర్, కె.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సలాది రాజు, సంఘ సభ్యులు కె.పద్మజ, బి.రత్నమణి, బి.నాగేంద్రకుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బేతెస్థ ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** క్రీస్తు జన్మదినం ప్రపంచానికి శుభదినం అని, ఈ సంతోషకరమైన నెలలో మొదటి శుక్రవారం బెతెస్థ చర్చిలో క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. రావులపాలెం గ్రామంలో గల బెతెస్థ ప్రార్ధన మందిరంలో పాస్టర్ రెవ.ఎన్.వి.రావు అధ్యక్షతన జరిగిన ఈ ఏడాది క్రిస్మస్ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గిరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రపంచానికి శాంతి, ప్రేమ, సహకారం అనే సందేశం ఇచ్చే గొప్ప పండుగ అన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలు మానవత్వానికి, సహోదరతకు, ప్రేమకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ వేడుకలకు జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు కర్రి నాగిరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి, కొమరాజులంక సర్పంచి జి.వి.కృష్ణారెడ్డి, తమ్మన శ్రీనివాస్, బొక్క ప్రసాద్, కర్రి సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజలు, సంఘ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ఉద్యమ ఆధార్ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది




**తుని, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని మండల వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఎల్లపు సత్తిబాబు ఆధ్వర్యంలో ఉద్యమ ఆధార్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ఐపీఓ రాజేష్, ఏపిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమ ఆధార్ క్యాంపులు నిర్వహించి మండల పరిధిలో గల, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్, వుడ్ వర్కర్స్, వెల్డర్స్ 42 రకాల తయారీదారులు గుర్తించి వారి యొక్క పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడానికి ఉద్యమ ఆధార్ ద్వారా వారికి ఒక రకమైన సర్టిఫికెట్‌తో గుర్తింపు తీసుకొచ్చి వారందరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి విధి విధానాలు తెలిపి వాటి ద్వారా వారి పరిశ్రమకు తోడ్పాటు నివ్వడానికి ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని మండలంలో తొలి విడతగా 158, రెండవ విడత 110 మంది తయారీదారులను గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ తమరన వరలక్ష్మి మండల మహిళా సమైక్య ప్రెసిడెంట్ పద్మ, సెక్రటరీ వెంకటలక్ష్మి, జెడ్ కన్సల్టెంట్ పవన్, సూరిబాబు, సిసి లు, వివో లు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా 3.0 పేరెంట్స్ - టీచర్స్ మీట్

– గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో

– ముఖ్యఅతిథిగా వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలంలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముమ్మిడివరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మెగా 3.0 పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను పూర్తి ప్రక్షాళన దిశగా తీసుకువెళ్తున్నారని అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు, డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రత్యేకంగా సన్నబియ్యం, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది చిన్నారులు చదువుతూ ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని మాట ఇవ్వటం జరిగిందన్నారు. ఆ మాట ప్రకారం తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని, ఇంత మంచి ప్రభుత్వం గతంలో ఎన్నడూ చూడలేదని, భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యా వ్యవస్థలో ఇంకా అనేక రకాల మార్పులు తీసుకురావడం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారని అన్నారు. అనంతరం టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా విలువలతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందని, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించకుండా, మంచిగా విద్యనభ్యసించి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సరియం రాజులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సర్పంచ్ శివ కనకరాజు, ఉపసర్పంచ్ నరసింహారావు, టిడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, స్థానిక వైద్యాధికారులు డా. దేవీనాగ్, డా. శ్రీలక్ష్మి, పోస్ట్ మాస్టర్ చిలుకూరు శ్రీనివాసరావు, వార్డెన్, గ్రామ పెద్దలు, పేరెంట్స్, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# భూమి కలుషితం.. భవితకు ముప్పు



**– భూ సంరక్షణ అందరి బాధ్యత మనిషి నిర్లక్ష్యం...మనుగడకు గండం..**
**– శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**
**– ప్రపంచ సాయిల్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** భూమిని కలుషితం కాకుండా సంరకించాల్సిన బాధ్యత, ప్రతి ఒక్కరిపై ఉందని, మనిషి విలాసాల కోసం భావి తరాలకు తీరని నష్టం తెస్తున్నారని శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ అన్నారు. ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో శుక్రవారం వరల్డ్ సాయిల్ డే (అంతర్జాతీయ భూమి దినోత్సవం) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నేల జీవులు, ఖనిజాలు, సేంద్రీయ భాగాలతో రూపొందించబడిన ప్రపంచం, ఇది మొక్కల పెరుగుదల ద్వారా మానవులకు, జంతువులకు ఆహారాన్ని అందిస్తుందని, మనలాగే, నేల ఆరోగ్యంగా ఉండటానికి తగిన మొత్తంలో పోషకాల సమతుల్యత అవసరమన్నారు. వ్యవసాయ వ్యవస్థలతో సాగు చేస్తున్న అన్నీ పంటల వల్ల భూమి పోషకాలు కోల్పోతుందని గుర్తుచేశారు. ఇటువంటి పరిస్థితుల్లో పుడమిని భద్రం చేయకపోతే ఆహారాన్ని ఉత్పత్తి చేసే గుణాన్ని కోల్పోతుందని, ఫలితంగా పోషక లోపం ఉన్న మొక్కలు ఉత్పత్తి అవుతాయి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే రాబోవు తరాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. సారవంతమైన భూమిని కోల్పోవడం వల్ల భవిష్యత్ తరాలను సంక్షోభంలో పడుతుందన్నారు. సాగు చేస్తున్న దశలో రసాయనాలు, రసాయనాలతో నీటిని భూమిలోనికి వదలడం, నీటి కాలుష్యం, వ్యర్థాలను భూమిలో కలిసేలా వదిలేయడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల మట్టి కలుషితం అవుతుందన్నారు. గత 70 ఏళ్లలో ఆహారంలో విటమిన్లు, పోషకాల స్థాయి బాగా తగ్గిపోయిందని, ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారని, బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులు, సకాలంలో వర్షాలు కురవకపోవడం, అడవుల నరికి వేత, మొక్కలు పెంచకపోవడం, నీరు నిల్వచేయలేకపోవడం, జల వనరులు తరిగిపోవడంతో భావి తరాలు తీవ్రంగా నష్టపోతారన్నారు.

నేలను కాపాడుకునేందుకు అందరి కృషి అవసరమన్నారు. తడిపొడి చెత్తను వేరుచేయడంతో పాటు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన పూర్వీకులు ఉపయోగించిన మట్టి పాత్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మల్లిక, శ్రీనివాసరావు, సంధ్య, ప్రసన్న, జ్యోత్స్న, అప్పాజీ, నాగేశ్వరరావు, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, నమ్రత, రమాదేవి, శివాని, వెంకటలక్ష్మి, జయంతి, వాసవి, ఇమాన్షి, శివదేవి శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించి దిశగా ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. శుక్రవారం జరిగిన 33వ వారం ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం వంటి పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతుందన్నారు. రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజులపై వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. అంతేకాకుండా కాకినాడ జిల్లాలోని సమస్యలను రాజ్యసభ సభ్యులు సాన



సతీష్ బాబు రాజ్యసభలో చర్చిస్తుండడంతో జిల్లావాసులు హర్షన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ వారం మొత్తం 20 అర్జీలు వచ్చినట్లు, అందులో 7 అర్జీలను వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, దశరథ్, డిఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కానూరు హైస్కూల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు శ్రీ అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డిసెంబర్ ఐదో తేదీ శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ జరిగినది. ఈ కార్యక్రమం నేతల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బావన మధు పూర్ణ చందు, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ గౌరీశంకర్, కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు బూరుగుపల్లి రాజు,రంకిరెడ్డి ప్రసాద్, ఎస్ఎంసి కోఆప్టెడ్ నెంబర్ వెన్నపు సుధాకర్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభ్యులందరూ తల్లిదండ్రుల ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా అధికారులు గ్రామ పెద్దలు మధ్యాహ్న భోజన పథకం మెనూ పరిశీలించారు.

## కాకినాడ నగరంలో రోడ్లపై తిరుగుతున్న పశువులపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

**– పశువుల యజమానులపై కఠిన చర్యలు – కలెక్టర్ ఆదేశాలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో రోడ్లపై తిరుగుతున్న ఎద్దులు, ఆవులు, గేదెల వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఈ సమస్యపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శణ్మోహన్ ఆదేశాల మేరకు నగరంలో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడినట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. శుక్రవారం నుండి నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచనలతో రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టి జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రారంభ దశలో విద్యుత్‌నగర్‌లోని నాన్సీ వీధిలో తిరుగుతున్న పశువులను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బంది తోలుకొని ఎస్.పి.సి.ఎకు తరలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నగరంలో రోడ్లపై తిరుగుతున్న



జంతువుల సమస్యను నిర్మూలించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. పశువులను తక్షణమే పట్టుకుని జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. నగర ప్రజల భద్రత, రహదారి రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకొని చర్యలు మరింత వేగవంతం చేయనున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్య నారాయణ తెలిపారు. నగరవ్యాప్తంగా ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.

## శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం పురుష సూక్తం మూల మంత్రములు నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.5 లక్షలు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి శుక్రవారం నిడదవోలు మండలం పురుషోత్తపల్లికి చెందిన ముళ్ళపూడి వెంకట సుబ్బారావు, లక్ష్మి రజని; ముళ్ళపూడి శివ రామకృష్ణ, సాయి శృతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని ఎంఈఓ లు పి వర ప్రసాద్ రావు, ఏ.సత్యనారాయణ లు అన్నారు. శుక్రవారం మండలంలోని 53 ప్రభుత్వ పాఠశాలలలో మెగా పేరెంట్స్–టీచర్స్ సమావేశాలను నిర్వహించారు. విద్యార్థి ప్రగతిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలపై సంసిద్ధత, 100 రోజుల ప్రణాళిక, పాఠశాల ప్రగతి మరియు ఇతర అనేక అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు నివేదించారన్నారు. తదుపరి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో తల్లిదండ్రుల మధ్యాహ్న భోజన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని అన్నారు. అంకంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్య క్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, సర్పంచ్ ముత్తాబత్తుల రాజు, కుదప కృష్ణమూర్తి, డిప్యూటి తహసిల్దార్ రామచంద్రమూర్తి, డిప్యూటీ ఎం.పి.డి.వో. పి.వి.ఆర్.కె. రాజు, ఏ.వో. స్వరూప్, వ్యవసాయ శాఖాధికారి పట్టాబిరామయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ, ప్రమీల కుమారి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**– రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల విషయంలో తలిదండ్రులు పాత్ర చాలా కీలకమని, అలాగే ప్రతీ విద్యార్థిపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తలిదండ్రుల సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశ పెట్టిన పథకాలు అమోఘమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటి వైస్ చైర్మన్ కె.సూర్యలక్ష్మి అధ్యక్షతన తలిదండ్రుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కెజిబివి ప్రిన్సిపాల్ కె.పద్మావతి ఆధ్వర్యంలో మా తెలుగు తల్లికి మల్లెపూ దండ గేయంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషా దేవి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం గత ప్రభుత్వం కంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా శ్రద్ధ వహించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.అలాగే తమ పిల్లలపై తలిదండ్రులు పూర్తి పర్యవేక్షణతో ఉండాలని కోరారు. విద్యార్థులకు తల్లికి వందనం వర్తింప జేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అని కొనియాడారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం ఇంట్లో ఒక్క పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపు జేస్తే మన ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు నాణ్యమైన ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందిస్తుందని, అలాగే వసతి గృహాల్లో వారికి అదనంగా కొన్ని రకాల సదుపాయాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకి దోహద పడుతుందని స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో తలిదండ్రుల సమావేశాలే కరువయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంచిగా ఇలాంటి సమావేశాలు పండుగ వాతావరణంలో ఏర్పాటు చేయటంతో పాటూ ఆయా పాఠశాల, కళాశాల, వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో వారే గుర్తించి పరిష్కారం కొరకు సూచనలు చేసే వెసలుబాటు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. అలాగే విద్యాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టిలో పెడితే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా వ్యవస్థ ద్వారా



కలిగే జ్ఞానంతో పాటూ అన్ని రంగాల్లో జ్ఞానం సంపాదించాలన్నారు. ఆడ పిల్లలు ఎలా ఉండాలన్న దానిపై వారిని చైతన్యం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలపై క్షుణ్ణంగా వివరించారు. కాబట్టి అలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు కచ్చితంగా పిల్లల పురోభివృద్ధిపై ఎప్పటికప్పుడు వారి తలిదండ్రులకు తెలియజేయాల న్నారు. ప్రతీ విద్యార్థి యోగ క్షేమాలపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పాఠశాలలో కొన్ని రకాల సమస్యలు ఉన్నట్లు ప్రాముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉందన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఇంకా తన దృష్టిలో పలు సమస్యలు ఉన్నాయని, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ జిల్లా విద్యా శాఖాధికారి వై.మల్లేశ్వరరావు, గంగవరం మండల విద్యా శాఖాధికారి టి.మల్లేశ్వరరావు, ఎంపీడీఓ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ తురక లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ పాము అర్జున్, మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, ఎంపీటీసి పండా ఆదినారాయణ, దుమ్ముల భాను, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, శారపు సత్యవేణి, మాజీ సర్పంచ్ పరమేశ్వర దొర, తెదేపా నాయకులు పూలే రాజు, కారం ప్రసాద్, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, గంగవరం సిడిపిఓ వి.సుచరిత ఆదిలక్ష్మి, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ ప్రకాష్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి

**– ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణలి**

**– 44వ వార్డు సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వివిధ సేవల కోసం సచివాలయాలను సందర్శించే ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతతో వ్యవహరించాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన మెహర్ నగర్‌లోని 44వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా సిబ్బందిహాజరు పట్టికను పరిశీలించిన కమిషనర్,ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంను పలకరించిన ఆయన, డివిజన్ పరిధిలో ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధుల ప్రబలింపు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సీజనల్



వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే సచివాలయానికి వచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# పెద్దనాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే సత్యప్రభను స్కౌట్, మార్చ్‌తో ఘన స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీట్ లోఎమ్మెల్యే సత్యప్రభ స్థానిక నాయకులతోకలిసి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతోకార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే పలు విషయాలు పట్ల అవగాహన ప్రదర్శన చేపట్టారు. గొల్లపల్లి బుజ్జి పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన క్రీడా దుస్తులను ఎమ్మెల్యే సత్యప్రభ విద్యార్థులకు అందజేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టిన చైల్డ్ మ్యారేజ్‌పై అవగాహన కల్పిస్తూ ప్రమాణము చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని కొనియాడారు. ప్రభుత పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం



అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. విద్యార్థులు తమ చదువుపై శ్రద్ధ వహిస్తూఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ, కూటమి శ్రేణులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ వర్మ, తాసిల్దార్ కుసరాజు, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, సిడిపిఓ పద్మావతి, సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు సూతి భూరయ్య, పెంటకోట మోహన్, కొప్పుల బాబ్జి, శెట్టి చిన్న, సంకర సత్యనారాయణ, పలువురు కూటమ పార్టీ శ్రేణులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలోని దివిలి, చంద్రమాంపల్లి గ్రామాలలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్, ఎస్‌సి వెల్ఫేర్ హాస్టల్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, పోస్ట్ మెట్రిక్ గరల్స్ హాస్టల్‌లను శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీతో కలసి తనిఖీ చేశారు. దీనిలో భాగంగా వసతి గృహాలలో ఉండే విద్యార్థులతో ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ ఆహారం, నీటి సరఫరా, పరిశుభ్రత, ఇతర అవసరమైన సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సౌకర్యాలు సమగ్రంగా ఉంచాలని, సంబంధిత హెచ్‌డబ్ల్యూఓలను ఆర్డీఓ ఆదేశించారు. అలాగే మెరుగైన సదుపాయాల కోసం తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ తెలియజేసారు. ఆమె వెంట హెచ్‌డబ్ల్యూఓలు సింహాచలం, చాముండేశ్వరి, రమేష్, తదితరులు ఉన్నారు.

## పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ - టీచర్ మీట్

**– ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక గరల్స్ హైస్కూల్ నందు పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ కార్యక్రమం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.జె.రవీంద్ర అధ్యక్షతన డివైఇఓ ఈ.ప్రభాకరశర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ కె.శ్రీరమణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్స్, బూట్లు వంటి సౌకర్యాలతో పాటు పౌష్టికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కావున విద్యార్థులు సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి వాతావరణంలో విద్యనభ్యసిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఆమె ఆకాంక్షించారు. దీనికి ముందుగా పాఠశాలలోని హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్‌లను, సైన్స్ ల్యాబ్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్ - టీచర్ సమావేశం





**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఎంపిటిఎం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, అల్లవరంలి నందు మెగా పేరెంట్ – టీచర్ సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎంపిపి యిళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యులు కొనుకు గౌతమీ మహేష్, అల్లవరం గ్రామ సర్పంచ్ బొమ్మి బాలవేణి, పిఎసిఎస్ అధ్యక్షుడు కంకిపాటి గోపాలకృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ మందా రాంబాబు, అభివృద్ధి కమిటీ చైర్మన్ బసవా వరహాల, అభివృద్ధి కమిటీ సభ్యులు బండిగుప్పాపు పాండురంగ, నడింపల్లి సూర్య నారాయణ రాజు, అడపా కృష్ణ ప్రసాద్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గెద్దాడ శ్రీనివాస్, ప్రధానోపాధ్యా యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు స్థానిక ఆర్ & బి ఇంజనీర్ పరిశీలకులుగా వ్యవహరించినారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్‌పై మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు




**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్‌లో భాగంగా కాకినాడ జిల్లా, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్..లక్ష్మి ఆదేశాలు మేరకు ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపివో దుర్గాదేవి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు బాల్య వివాహ ముక్త భారత్‌పై మండల స్థాయి బాల్య వివాహ నిషేధ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మండల ఇంచార్జి జ్యోతుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఉమ్మడి జాన్, రావు చిన్నారావు, జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్.లక్ష్మి, పిఠాపురం ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్.ఎస్.కె.దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ సుష్మ, యూ.కొత్తపల్లి స్టేషన్ ఎస్సై వెంకటేష్ విచ్చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్.లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 16 మార్చి 2025 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అన్నారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడుపై ఉందని అన్నారు. బాలలను స్నేహపూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిపివో దుర్గాదేవి మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తుమ్మల బాబు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. అనంతరం బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి బి.వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీరలక్ష్మి, సారమ్మ, మానసాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, సిఆర్ఎఫ్ ఎన్జీవో చంద్రిక, కూటమి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు పరిశీలన



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని వీరవరం పంచాయతీ పరిధిలో వీరవరం దబ్బపాలెం గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఎంపీడీవో కుమార్ పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా వీరవరం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు అలాగే గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సదర షెడ్డు చుట్టూ ప్రహరీతోపాటు విద్యుత్ మరియు నీటి సౌకర్యం కల్పించాలని ఈ పనులను 15 రోజుల్లో పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో పూర్తి చేయాలని స్థానిక కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. అలాగే గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రతి 15 రోజులకు ఒకసారి క్లీనింగ్ చేయాలని సూచించారు అలాగే దబ్బపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి ప్రతి ఒక్కరికి రోజుకు 307 రూపాయలు రావడానికి ఎటువంటి కొలతల ద్వారా పని జరగాలి అనే విషయంపై ఫీల్డ్ అసిస్టెంట్‌తో కొలతలు వేయించి గ్రామస్తులకు తెలియజేశారు అసంఘటిత కార్మికులు 110 రూపాయలు చెల్లించడం ద్వారా ఐదు సంవత్సరాలకు గాను భీమా సౌకర్యం పొందాలని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి వంద రోజుల పని దినాలు కల్పించాలని ఆధార్ సీడింగ్ నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు కంపోస్ట్ పిట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమ ంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మీయ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు ఎక్కడ..?

**-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో తల్లితండ్రులు ఎక్కడని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగాను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రశ్నించారు. విద్యాభ్యాసంలో మౌలికమైన మార్పులు తీసుకువచ్చే దశలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి నెహ్రూ మాట్లాడుతూ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు, ఏ స్థాయిలో వారి విద్యాభ్యాసం జరుగుతుంది, ఈ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు ఏ విధంగా ఉన్నాయి, వీటికి కావలసిన ఏర్పాట్లు ఏ విధంగా చేసుకోవాలి అన్న విషయాలు పై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించుకునే సమావేశం ఈ ఆత్మీయ సమావేశమని అన్నారు. కానీ ఈ ఆత్మీయ సమావేశంలో విద్యార్థులు ఉన్నారే తప్ప వాళ్ళు తల్లిదండ్రులు ఎక్కడ అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హై స్కూల్ ప్రథమ ఉపాధ్యాయుని ప్రశ్నించారు. పాఠశాల పై దృష్టి పెట్టి మీ యొక్క విధి నిర్వహిస్తే ఈ విధంగా జరిగేది కాదని హెచ్చరించారు. మీకేమైనా పనులు ఉంటే, వ్యాపారాలుంటే, వేరే ఉద్యోగాలు ఏమైనా చేసుకుంటే ఇక్కడ నుంచి బదిలీ అయిపోయి మీ ఉద్యోగాలు చేసుకోండి అని సలహా ఇచ్చారు. అంతేగాని ఇక్కడ ఉద్యోగం చేస్తూ మీ యొక్క వ్యవహారాలను చక్కబెట్టుకోవడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మీరు హెచ్ఎంగా ఉండగా పాఠశాలలో హాజరు శాతం ఎందుకు తగ్గిందనిహాజరు శాతం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమిషనరును చుట్టుముట్టిన టిడ్కో నివాసితులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో 1056 ప్లాట్లు సంబంధించి కి 350 మందికి గవర్నమెంట్ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈజీ హోం ఫైనాన్స్ ప్రైవేట్ వారికి అప్పగించడంతో వారు అంగీకరించుకుంటా మున్సిపల్ కమిషనర్ను ఏ శ్రీవిద్య ను శుక్రవారం సాయంత్రం చుట్టుముట్టారు. తమకు ప్రైవేట్ ఫైనాన్స్ వద్దు అని ప్రైవేట్ ఫైనాన్స్ వారికి అప్పగించడం వలన వారు వద్ద రుణాలు తీసుకోవడానికి తమకు అంగీకారం కాదని తెలిపారు. పద ఏళ్ల క్రితం నిర్మించిన ప్లాట్లు ఇటీవల ఇవ్వడంతో తమకు కనీస సౌకర్యాలు లేవని స్లాబ్ లీకేజీలు అవుతున్నాయని, కనీస సదుపాయాలు లేవని కిటికీ లు కరెంట్ లేవని రుణాలు రద్దు చేయాలని కోరారు లక్ష రూపాయల సంబంధించిన ప్లాట్లు 50000 సంబంధించి ప్లాట్‌లుకు వాయిదాలు చెల్లించలేమని అన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీ విద్యను వివరణ కోరగా ప్రస్తుతం 350 ప్లాట్ల సంబంధించి రుణాలు మంజూరు కాలేదని ఆ ప్లాట్లు అన్ని ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ 350 ప్లాట్ లకు రుణాలు ఇవ్వడానికి గవర్నమెంట్ బ్యాంకులు ముందుకు రాని కారణంగా ప్రభుత్వం ప్రైవేట్ బ్యాంకులకు అప్పగించిన కారణంగా ప్లాట్ లబ్ధిదారులు ప్రైవేట్ ఫైనాన్స్ మాకొద్దని అంటున్నారని తెలిపారు. 350 ప్లాట్ లకు సంబంధించి రుణాలు ఇవ్వడానికి ఇప్పటివరకు 27 మంది అంగీకారం తెలిపారని తెలిపారు. మిగిలినవారు ముందుకు రావడం లేదని తెలిపారు టి డ్కో లబ్ధిదారులు రుణాలు రద్దు చేయాలని కోరుతున్నారని రుణాలు రద్దు జరగదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మంజుల మెప్మా ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పండగ వాతావరణంలా మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ పాఠశాలలు కళాశాలలో శుక్రవారం పండుగను తలపించేలా మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి ఏపీ గురుకుల కళాశాల నందు, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, బాలుర ఆశ్రమ పాఠశాల నందు, బోర్నగూడెం బాలుర ఆశ్రమ పాఠశాల నందు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కళాశాల పాఠశాల అభివృద్ధికి అధికారులు, పేరెంట్స్, ప్రజాప్రతినిధులు సమన్వయం కావాలని, అలానే విద్యార్థులకుమెరుగైన విద్యను అందించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని దీనికి తల్లిదండ్రులు సహకరించాలని చర్చించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాల వలన వారిద్దరి మధ్య సమన్వయం ఏర్పడి విద్యా వ్యవస్థను మెరుగుపరచడంలో ప్రముఖ పాత్రపోషించడం జరుగుతుందని అభిప్రాయం. ఈ సందర్భంగా గురుకుల కళాశాలలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, స్థానిక సీఐ గౌరీ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అలానే పేరెంట్స్ ఉపాధ్యా యులు సమన్వయంతో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ వెంకట లక్ష్మీ అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన తల్లికి జ్ఞాపకను అందజేశారు. అలానే సిఐ గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ వయసులో పిల్లలు తెలిసి తెలియక తప్పటడుగులు వేస్తారని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని గమనించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద అపారమైన నమ్మకం పెట్టుకోవడంతో ఆకర్షణ, కొందరు ప్రలోభాలకు లోనై జీవితాలు నాశనం చేసుకోవడం జరుగుతుందని ఈ విషయం పోలీస్ స్టేషన్ వరకు వచ్చిన తర్వాత ఇలా చేస్తాడు, చేస్తాది అనుకోలేదని తల్లిదండ్రులు చెప్పడం పరిపాటి అయిపోతుందని సి ఐ గౌరీ శంకర్ అన్నారు. భవిష్యత్తుకు బాటలు వేసే వయసు ప్రముఖ పాత్ర పోషిస్తుందని మాయమాటలు నమ్మి పెద్దలు చెప్పే మాటలు చాదస్తంగా ఉంటాయని ఆయన అన్నారు. కొందరు పాడైపోయిన వారి గురించి ఉదాహరణగా చెబుతూ ఫోన్లో జరిగేవన్నీ వాస్తవాలు కాదని, పేరెంట్స్, ఉపాధ్యాయులు చెప్పేవి శ్రద్ధగా విని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సి ఐగౌరీ శంకర్ సూచించారు. అలానే జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలానే విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీఐజీసీ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కు పునాదులు పాఠశాలలలేనని ప్రతి ఒక్క విద్యార్థి పేరెంట్స్, ఉపాధ్యాయులు చెప్పే మాటలు విని సక్రమంగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మాణం.. మంత్రి దుర్గేష్

**-పెరవలి మండలం ముక్కామల గ్రామంలో శ్రీ నల్ల పుల్లయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 3.0)లో పాల్గొన్న మంత్రి దుర్గేష్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. డిసెంబర్ 5వతేదీ శుక్రవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని ముక్కామల గ్రామంలో శ్రీ నల్ల పుల్లయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లోతల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 3.0)లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా మంత్రి దుర్గేష్ మధ్యాహ్న భోజనం వడ్డించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించిఅభినందించారు. విద్యార్థులవ్యక్తిత్వ వికాసానికను గుణంగా ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రోగ్రెస్ కార్డులను చూసి విద్యార్థుల అభిరుచులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమవ్వాలో తెలుసుకొని సంబంధిత మార్గదర్శకత్వం అందించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన చార్ట్ లను, ప్రయోగాలను పరిశీలించి ప్రశంసించారు. అనంతరం చిన్నారులతో కలిసి మంత్రి దుర్గేష్ సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మెగా పేటీఎం 3.0లో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**-విద్యావ్యవస్థలో వినూత్న ఆలోచనలు..**

**విప్లవాత్మక సంస్కరణలకు నాంది : మంత్రి కందుల దుర్గేష్**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖకు పెద్దపీట వేశామన్నారు. పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింపజేసి తద్వారా వారిలో మానసిక వికాసంతో పాటు విద్యార్థుల అభిరుచులకనుగుణంగా వారికి తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మధ్య అనుసంధానం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచన నుండి పుట్టిన కార్యక్రమమే ఈ మెగా పీటీఎం 3.0 అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయవంతం అయ్యాయన్నారు. అన్ని సబ్జెక్టుల్లో బేసిక్ పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది అని తెలిపారు. పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి. తరగతి గదిలో, బడిలో వారి నడవడిక ఎలాఉంది. ఇంట్లో ఎలా ఉంటున్నారు వారి బంగారు భవిష్యత్తుకు ఏం చేస్తే, ఎలా చేస్తే బాగుంటుందో చర్చించేందుకు ఇది సరైన వేదిక అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. విద్యార్థులకు చదువుతో పాటే నైతిక విలువలు బోధించడం శుభపరిణామమన్నారు. మొదటితరగతినుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు సైతం యూనిఫాంలు ఇచ్చామన్నారు. తద్వారా ఐకమత్యం, సారుప్యత,అందరూ సమానమేనన్న భావన పెరుగుతుందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ ప్రవేశపెట్టామని వివరించారు. కుటుంబంలో అందరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద రూ.15,000 నగదు జమ చేస్తుందని తెలిపారు. తద్వారా ప్రభుత్వ బడుల్లో డ్రాపౌట్స్ సంఖ్య తగ్గి చేరికల శాతం పెరుగుతోందన్నారు. దీన్ని మొక్కుబడి కార్యక్రమంగా తీసుకోవద్దని అన్నారు. అందరూ కలిసి ఈ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తేనే కార్యక్రమ లక్ష్యం సాధించగలుగుతామన్నారు. కార్యక్రమాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ప్రయత్నం పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడండి

**- పార్టీని బలోపేతం చేయండి**

**- రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేయండి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గ్రామ గ్రామాన అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని ఆ సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు చేయాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సిపిఐ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా విస్తృత సమితి సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ఈశ్వరయ్య మాట్లాడుతూ పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక - రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పినా రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం పేదలపై తెరచాప ద్రోహమని అన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం వల్ల, పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందలేని పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరయ్య ఆరోపించారు. కనీసం ఇప్పటికే కట్టిన పిడికో ఇళ్లు అయినా వెంటనే స్వాధీనం చేసి పేదల చేతికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు...స్మార్ట్ మీటర్లపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చాకే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై ?12,000 కోట్లపైచిలుకు భారం మోపుతున్నారని అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఫ్యాన్ తిరిగిందన్న కారణానికే అదనపు బిల్లులు విధించడం ప్రజలపై అదనపు భారం మోపడమే అని వ్యాఖ్యానించారు. రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం కొత్త బానిసత్వపు వైఖరి అని ఈశ్వరయ్య మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.

పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన లోకేష్ బాబుపై విమర్శలు గుప్పించారు. విదేశీ పర్యటనలు పెడుతూ పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నా, రాష్ట్రంలో ఒక్క పెద్ద పరిశ్రమ అయినా ప్రారంభమైందా? ఒక్క కొత్త ప్రాజెక్టు వచ్చిన ఆధారం ఉందా? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు..సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి కొత్త దిశానిర్దేశం ఇవ్వనున్నదని గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ గోపీచంద్





**గండేపల్లి, మేజన్ న్యూస్ :** మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ బి గోపీచంద్, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ జె. వి. బి సురేష్ జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ . శ్వేత, తదితరులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మం డల పరిధి శంకరంపాలెం పంచాయతీలో మ్యాజిక్ డ్రైవ్ పనులు, మురారి గ్రామంలో మావిరెడ్డి వీరభద్రరావు( రైతు) నిమ్మ తోట ఆర్టికల్చర్ వాల్ క్యాటిల్ షెల్టర్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులను నాణ్య త ప్రమాణాలతో ఉండే విధంగా చూడాలని అన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపయోగించుకునే పనులపై అవగాహన కల్పించాలని తెలిపారు. వీరి వెంట స్థానిక ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్యరెడ్డి,నరేష్ ,ఏ పీ ఓ ఎం ఆర్ కృష్ణంరాజు, ఈసీ రమేష్, సాంకేతిక అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరంపాలెంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సింగరం పాలెంలో శుక్రవారం 33/11కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మూడు కోట్ల 29 లక్షలు రూపాయలతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ సుమారు మూడు గ్రామాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూలో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న సింగరంపాలెం, రామయ్య పాలెం, కే గోపాలపురం గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీర్చేందుకు 33/11 విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించడానికి స్థలానందించిన మోహనరావుని ఈ సందర్భంగాఅభినందిస్తున్నానని అదేవిధంగా గండేపల్లిలో ఐదు ఎకరాల స్థలంలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, కుంచే రాజా, అడబాల భాస్కర రావు, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, ఎస్ ఇ ప్రసాద్, ఇ ఇ వీరభద్రరావు, ఏ డి మలాకి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి దర్శనార్థం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా కలెక్టర్ షాన్ మోహన్‌కు కార్యనిర్వాహనాధికారి సుబ్బారావు, ఏఈవో అనకాపల్లి ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఈవో సుబ్బారావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును అందజేశారు.

# ఆదివాసీ నిర్వాసితులకు పునరావాసంలో అన్యాయం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను అధికారులు నిండా ముంచుతున్నారని, అక్రమంగా ఏజెన్సీలో వలస వచ్చిన నాన్ ట్రైబల్స్‌కు ఒక న్యాయం చేస్తూ, అసలైన ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆరోపించారు. దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీ కొండమొదలు ఆర్ అండ్ ఆర్ కాలనీ శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు చట్టాల గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలు అమలు అయితేనే ఆదివాసులకు హక్కులు దక్కుతాయని, కాబట్టి ప్రతి ఆదివాసి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ చేస్తున్న హక్కుల సాధన పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలు తెలియజేసిన సమస్యల గురించి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వలన ముంపుకు గురై, ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు భూమికి భూమి ఇవ్వలేదని, అదేవిధంగా చాలామంది ఆదివాసులకు పోలవరం నష్టపరిహారం చెల్లించలేదని, దీని మూలాన ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులకు ఎంత విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేసారు. బతికున్న బాధితులను చనిపోయినట్లు చిత్రీకరించి, వారికి నష్టపరిహారం ఇవ్వకుండా ఎగవేశారని, ఇది అత్యంత బాధాకరమైన విషయమని వారు ఆవేదన వ్యక్తంచేసారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప్రాజెక్టు కింద నిర్వాసితులుగా మారుతున్న ప్రతి ఆదివాసికి నష్టపరిహారం చెల్లించాలని, పోడు భూమి పట్టాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి భూమి చూపించి పట్టాలు ఇవ్వలేదని, మరి కొంతమందికి పట్టాలు ఇచ్చి భూములు చూపించలేదని, వీటిపై ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు కొండమొదలు ఆర్ అండ్ ఆర్ కాలనీ సందర్శించి, ఇక్కడ ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ప్రజా భాగస్వామ్యంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యాలగడ నాగేశ్వరరావు, నడిపూడి గాంధీ, బి.రామన్న దొర, సరే గంగ రాజు, అందాల అబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి నిడదవోలు వాస్తవ్యులు మంత్రప్రగడ నాగేశ్వరరావు రూ.1,00,000లు విరాళంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

## ప్రాథమిక పరీక్షలు... ప్రాణాంతక వ్యాధుల నివారణకే

– శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్



పెరవలి, మేజర్ న్యూస్ : ప్రాథమిక పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా నివారణ చేయవచ్చని శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బల్లిపాడు గ్రామంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే క్యాంపు ను రవీంద్రనాథ్ ప్రారంభించారు. ప్రభుత్వం, సేవా సంస్థలు నిర్వహించే వైద్య శిబిరాలలో పాల్గొని, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని, ఆరోగ్యం పై అవగాహన కల్పించుకోవాలని రవీంద్రనాథ్ అన్నారు. ప్రాదిమిక దశలో జాగ్రత్త పడితే, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నందమూరి తారక రామారావు బసవ తారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారి మొబైల్ వాన్ లో పరీక్షలు నిర్వహణ కార్యక్రమాన్ని తణుకు మాజీ మునిసిపల్ చైర్మన్ వంక రాజకుమారి ప్రారంభించారు.తొలుత మదన గోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గ్రామంలో హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లి తండ్రుల కార్యక్రమంని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిరగని నాగేశ్వరరావు ,కార్యదర్శి చిట్టాల బాల మురళి కృష్ణ, ట్రెజరర్ వర్దినీటి వెంకట శివ, ఉలుసు భాస్కరరావు, దాసం బాబ్జీ, ఆకుల రామచంద్ర రావు,కసిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

– ఎమ్మెల్యే సత్య ప్రభ



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. శుక్రవారం ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, కూటమి పార్టీ శ్రేణులకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్దనాపల్లి గ్రామము నుండి చిన్నింపేట జాతీయ రహదారి వరకూ రూ 1.35 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్ పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 10లక్షల రూపాయల గ్రామపంచాతీ నిధులతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యప్రభ, స్థానిక నాయకులు సమక్షంలో శంకుస్థాపన చేశారు. గ్రామంలో యం జి, ఎన్ ఆర్ ఇ జి ఈ ఎస్ 15 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి సి రోడ్ ను ప్రారంభించారు. స్థానిక ఆదిఆంధ్ర కాలనీలో రూ 75 వేలు వ్యయంతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను ఈ సందర్బంగా గ్రామ ప్రజలు కూటమి శ్రేణులు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ద సూర్యప్రకాశరావు. ఎంపీటీసీ బుద్ద సత్యవతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, సూతి భూరయ్య, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు. పసల సూరిబాబు,అవసరాల సూర్య ప్రకాష్, రావు, దనేకుల భద్రరావు, అదృష్టదీపుడు, బస్వా ప్రసాద్, పైరాల కనకారావు, నూకతాటి ఈశ్వరుడు, ఎంపీడీవో రవికుమార్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, ఎమ్మార్వో కుసరాజు, పలువురు అధికారులు కూటమి శ్రేణులు హాజరయ్యారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణ దారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై సమీక్ష



పెద్దాపురం,మేజర్‌న్యూస్:పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్వో మరియు ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఓటర్ల వివరాలు, చేర్పులు, తొలగింపులు, మరియు సవరణలు మండలాల వారీగా క్లైమ్‌లు, క్లైమ్‌ల అభ్యంతరాలు, ఫారం6, ఫారం7, ఫారం8 యొక్క వివరాలు సమీక్షించడం జరిగింది. అలాగే 1200మంది ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 అంశాలపై ఆర్డీఓ సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఈఆర్వోలు సిహెచ్.వెంకటలక్ష్మీ, చంద్రశేఖర రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్...



అడ్డతీగల, మేజర్ న్యూస్ : విద్యార్థి దశలో ఉన్న ప్రతి ఒక్కరి పట్ల గురువులతోపాటు తల్లిదండ్రులు కూడా సమన్వయంతో శ్రద్ధాసక్తులు చూపడం వల్ల పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు ,ప్రముఖులు వ్యాఖ్యానించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అడ్డతీగల మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని ఆశ్రమ ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో కూడా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తమ పిల్లలు పాఠశాలలలో ఏ విధంగా చదువుతున్నారు ఇకపై ఏ విధంగా వారిని తీర్చిదిద్దాలో అందులో తల్లిదండ్రుల పాత్ర ఎంతవరకు ఉంటుందో అనే విషయంపై ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు ప్రతి విద్యార్థి ఇంటి వద్ద ఉన్న సమయంలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధించే అంశాలను మరల ఇంటి వద్ద తర్ఫీదు ఇచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తుందని వెల్లడించారు అడ్డతీగల మండలం మొత్తం కోలాహలంగా జరిగిన ఈ మెగా పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు, పోలీసులు ఎదురు కాల్పులు ఘటనలపై 15, 16 తేదీల్లో మెజిస్టేరియల్ విచారణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో గత నెల 18,19 తేదీల్లో పోలీసులు, మావోయిస్టులు మధ్య జరిగిన ఎదురు కాల్పులు ఘటనలపై ఈనెల 15, 16 తేదీల్లో రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెజిస్టేరియల్ విచారణ జరుగుతుందని స్థానిక సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ శుభం నొక్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మారేడుమిల్లి సమీప అటవీ ప్రాంతాల్లో జరిగిన రెండు ఎదురు కాల్పులు ఘటనల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు 13మంది మావోయిస్టులు హతమయ్యారు. మారేడుమిల్లి మండలం పాములూరు పంచాయతీ కొండవాడ గ్రామం సమీపంలో 18-11-2025న జరిగిన పోలీసు బృందాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పులపై %దీచీూ% సెక్షన్ 196(2) (%ఎ%) మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 176 నిబంధనల ప్రకారం, మెజిస్టీరియల్ విచారణ నిర్వహిస్తున్నట్లు ప్రజలకు తెలియజేసారు.భారతీయ న్యాయ సంహిత, చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం, ఆయుధ చట్టం మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని బహుళ నిబంధనలు కింద నేరాలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నంబర్ 52/2025, తేదీ: 18-11-2025 కింద కేసు నమోదు చేయబడింది. ఈ కాల్పుల్లో మరణించిన ఆరుగురు వ్యక్తులు ఈ విచారణలో ఉన్నారు. దీని ప్రకారం, మృతుల కుటుంబ సభ్యులు, ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసు అధికారులు, విచారణ నిర్వహించిన పంచాయతీదార్లు మరియు పోస్ట్‌మార్టం నిర్వహించిన వైద్యులు 15.12.2025 (సోమవారం) మధ్యాహ్నం 02:00 గంటలకు రంపచోడవరంలోని సబ్-కలెక్టర్ & సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో రంపచోడవరంలోని సబ్-కలెక్టర్ & సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాలని, వారి వాంగ్మూలాలను నమోదు చేయడానికి మరియు విచారణలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ ఎన్‌కౌంటర్ సంఘటనకు సంబంధించి వ్యక్తిగత సమాచారం, ఆధారాలను సమర్పించాలనుకుంటే ఏ ప్రజా సభ్యుడైనా పైన పేర్కొన్న తేదీ సమయంలో మెజిస్టీరియల్ విచారణ సమయంలో హాజరై వారి వాంగ్మూలాన్ని సమర్పించవచ్చునని తెలిపారు. ఈ నోటీసు పారదర్శకత కోసం జాతీయ మానవ హక్కుల కమిషన్ మరియు సుప్రీంకోర్టు నిర్దేశించిన మానవ హక్కులు విధానపరమైన ఆదేశాలకు అనుగుణంగా జారీ చేసినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా మారేడుమిల్లి మండలం గుజ్జు మామిడి వలస సమీప అటవీ ప్రాంతంలో జరిగిన మరో ఎదురు కాల్పులు ఘటనపై ఈ నెల 16వ తేదీన మెజిస్టేరియల్ విచారణ జరుగుతుందని సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు.

# జూనియర్ కళాశాలలో మెగా పీటీఎం 3.0

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 3.0లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, ప్రాక్టికల్ మెటీరియల్, రికార్డులు, ఆబ్జెక్టివ్ మెటీరియల్ తదితరాలను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలవుతోందని వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా అందించే పుస్తకాలను వినియోగించి ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు కీలక విద్యా పథకాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి నరసింహం అధ్యక్షత వహించి, కళాశాల పురోగతి నివేదికను సమర్పించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.కృపారావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ ప్రవేశాలు పొందిన వారికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జాయింట్ కార్యదర్శి ఏ.శ్రీనివాసన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం అందిస్తూనే, అంబులెన్స్, ఫ్రీజర్ వంటి సేవలు తమ సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.

కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి సంఘం చైర్మన్ ఎం.గోపాలకృష్ణ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.త్రినాథరాజా, ఏజీఎంఓ బి.రామకృష్ణ, అధ్యాపకులు ఏ.కిరణ్ కుమార్, ఏ.శివకుమార్, ఏ.కళ్యాణ్ కుమార్, పి.చార్లెస్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అమిగోస్ ఐఏఎస్ అకాడమీ వారిచే విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలని అన్నారు. సివిల్ సర్వీస్ ఉద్యోగిగా లేదా ఒక ఎంటర్ప్రెన్యూర్ గా స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు, అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యసాధనకు సమయపాలన చాలా ప్రధానమని అన్నారు. సివిల్ సర్వీసెస్‌లో ఉండే వివిధ సర్వీసులను, సిలబస్ మరియు చదవాల్సిన పుస్తకాలు, పోటీ పరీక్షలలో జనరల్ స్టడీస్ మరియు కోర్ సిలబస్ యొక్క ప్రాధాన్యత వివరించారు. విద్యార్థులు అభివ్యక్తి నైపుణ్యాలను పెంపొందించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సీనియర్ మేనేజర్ వై భాస్కరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ప్రతిరోజు పత్రికలను, అకాడమీ పుస్తకాలను చదవాలని అన్నారు. అమిగోస్ అకాడమీ నిర్వహిస్తున్న కోర్సులను వివరించారు. ఈ




కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందం ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, సివిల్ సర్వీసెస్ ఆసక్తిగల విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరంలో పెన్షనర్ల పొదుపు సంఘ సమావేశం



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో డిసెంబర్ 5 వతేదీ శుక్రవారం పెన్షనర్ల సమావేశం జరిగింది. గ్రామ సచివాలయం వద్ద జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని అన్ని రకాల పెన్షన్దారులు హాజరయ్యారు. 1.1.2019వ సంవత్సరం నుండి 1.12.25 సంవత్సరం వరకు ప్రతి పెన్షన్ దారుడు ఒక్కొక్కరు 20 రూపాయలు చొప్పున పొదుపు చేసుకుని ఇంతవరకు రూ 5,74,585 లు సొమ్ము పొదుపు చేశారని సదరు సొమ్ము నుండి సంఘ సభ్యులు మరణించిన వారికి ఒక్కొక్కరికి రూ 7,500 లు రూపాయలు చొప్పున దహన ఖర్చులు సహాయార్థం కుటుంబ సభ్యులకు అందజేసి ఉన్నారు అని ఈ విధంగా మరణించిన 75 మందికి 5,62500 ఇవ్వటం జరిగిందన్నారు. మిగిలిన మొత్తం 12,085 రూపాయలు ఉందని పెన్షన్ దారులకు తెలియజేశారు.

## ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సింగరంపాలెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరంపాలెం గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీళ్లు అందించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ నిధుల ఈ వాటర్ ప్లాంట్ నిర్మించమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ, సింగలూరి రామ్ దీప్, అక్కిన సుదర్శన్ రావు, ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి, అక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కుక్కల రమేష్, కుక్కల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ఎస్ఎస్ఏ ద్వారా సామాజిక సేవలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సామాజిక సేవలు చేయడం జరుగుతుందని మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నూతిక రాజు, నేతల ఉమా పేర్కొన్నారు. మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా పేద ప్రజలకు సేవలు చేయడం జరుగుతుందని మదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నూతిక రాజు పేర్కొన్నారు. కాకినాడ సాంబమూర్తినగర్‌లో గల ప్రభుత్వ బదిరుల ఉన్నత పాఠశాల లోమదర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లోగోను ఆవిష్కరించారు. తొలుత సరస్వతి దేవికి పూలదండలు వేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్గనైజేషన్ ద్వారా తొలి కార్యక్రమాన్ని బదిరు పాఠశాలలో పాఠశాల బదిరుల విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మా ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు స్నేహితుల సహకారంతో కల సాకారమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దినకర్, వసీం ఖాన్, మనోహర్ రాజ్, జాన్ కుమార్, శేఖర్, సత్యనారాయణ, ప్రేమ్ స్వరూప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగారు..మా సమస్యలు ఇవే..జర తీర్చండి సార్

**– కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి**
**– ఏటిగట్టు నుండి గోదావరికి వెళ్లే పెద్దపుంతకు రోడ్డు మంజూరు చెయ్యండి**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** మంత్రిగారు.. మా సమస్యలు ఇవే... జర తీర్చండి సార్ అంటూ ముక్కామల గ్రామ శివారు ఉమ్మడివారిపాలెం, ఓదూరువారిపాలెం గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు మంత్రి దుర్గేష్ కు వినతి పత్రం అందించారు. డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం ముక్కామల గ్రామంలోని శ్రీ నల్ల పుల్లయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన మంత్రి దుర్గేష్ ను రెండు గ్రామాలకు చెందిన నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన నాయకులు తమ గ్రామాల్లో ఎవరైనా శుభకార్యాలు చేసుకోవడానికి, సమావేశాలు పెట్టుకోవడానికి సరైన సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కావున తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి అని మంత్రి దుర్గేష్ ను కోరారు. అదేవిధంగా ఉమ్మడివారిపాలెం వంతెన దిగువ ఉన్న గోదావరి కి వెళ్లే పెద్దపుంత రహదారి స్థానిక వ్యవసాయదారులకు, సమీప గ్రామాల వారందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని పరిసర గ్రామాలకు సంబంధించి ఎవరైనా చనిపోయిన వర్షాకాలం గోదావరి తీరానికి తీసుకు వెళ్ళటానికి ప్రస్తుతం చాలా ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా రైతులు పండించే పంటలు తీసుకురావడానికి కూడా సరైన రహదారి సౌకర్యం లేక కష్టతరంగా ఉంటుందని కావున ఏటిగట్టునుండి గోదావరి కి వెళ్లే పెద్దపుంతకు రోడ్డు మంజూరు చేయవలసిందిగా మంత్రి దుర్గేష్ కు వినతి పత్రం అందించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం గోదావరికి వరదలు వచ్చిన సమయంలో ఉమ్మడివారిపాలెం, ఓదూరువారిపాలెం, ముత్యాలవారిపాలెం గ్రామాలలో లంక భూములు కోతకు గురవుతున్నాయని ఈ సమస్య గత 30 సంవత్సరాలుగా ఉందని అయితే గ్రామానికి చెందిన నాయకులు కమిటీలుగా ఏర్పడి గతంలో నియోజకవర్గ శాసనసభ్యులుగా చేసిన నాయకుల దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడంతో గోదావరి వరదల వల్ల లంక భూములు కోతకు గురి కాకుండా గతంలో టన్నెల్స్ మంజూరు చేశారని అందువల్ల కొంతైనా లంక భూములు మిగిలాయని అయితే ప్రస్తుతం సమస్య పెద్దదై గతంలోని టన్నెల్సుకు ముందు బాగాన, టన్నెల్స్ తర్వాత బాగాన కోతకు గురవుతుందని కావున అవసరమైన మేరకు టన్నెల్స్ కొత్తగా ఏర్పాటు చేస్తే లంక భూములను కాపాడవచ్చునని తద్వారా ఇక్కడ ప్రజలకు, లంక భూముల సేద్యమే జీవనాధారంగా బ్రతుకుతున్న మా మూడు గ్రామాలకు చెందిన రైతులను కాపాడిన వారు అవుతారని వారు మంత్రికి విన్నవించుకున్నారు. లంక భూములు కోతకు గురికాకుండా గోదావరి లంక ప్రాంతాన్ని ఒకసారి పరిశీలించి నిపుణులతో నివేదిక తెప్పించుకుని అవసరమైన అంత మేరకు టన్నెల్స్ మంజూరు చేయించండి తద్వారా గోదావరి పరివాహక తీర ప్రాంత గ్రామాలైన ఉమ్మడివారిపాలెం, ఓదూరివారిపాలెం, ముత్యాలవారిపాలెం గ్రామాల్లో లంక భూములను మరియు లంక భూముల్లో వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులను కాపాడండి అని మంత్రి దుర్గేష్ కు వినతి పత్రం అందించారు. రైతులు సమస్యలు విన్న మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించి త్వరలో నేను ఈ ప్రాంతాలు సందర్శిస్తాను మీ సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆనందానికి అవధుల్లేవు. ఈ కార్యక్రమంలో ఉమ్మడివారిపాలెం, ఓదూరువారిపాలెం ముత్యాలవారిపాలెం గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## గండేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**– వెల్లువెత్తిన ప్రజానీకం**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వినతులు సమర్పించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీస్‌తో పాటు, ప్రతి మండల కేంద్రంలో ఏదో ఒకచోట ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు సైతం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం155 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జడ్పీటిసి పరిమి మంగతాయారు బాబు, ఎంపీపీ చలగల దొరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్తకొండ బాబు, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి, అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలి




**కాకినాడ, మజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఐ నాయకులు శుక్రవారం స్థానిక ఏలేశ్వరం డిగ్రీ కళాశాల వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి సత్యం మాట్లాడుతూ ఈ నెల 12,13,14 తేదీలలో తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి విద్యారంగాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని, స్త్రీ శక్తి పథకం పెట్టి బస్సుల సంఖ్య పెంచలేదని దీనివలన విద్యార్థులు కాలేజీలకు వెళ్ళేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు బస్సులు సరిపోవడం లేదని విమర్శించారు. నూతన విద్యావిధానం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున తక్షణమే నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని, రాష్ట్రంలో జీ.ఓ నంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పడక ఇబ్బందులు పడుతున్నాం ్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) నిరంతరం పోరాడుతుందన్నారు.తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు విఫెన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ అలవర్చుకోవాలి

**– డిసిసిబి చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు)**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రమ శిక్షణ అలవర్చుకోవాలని డిసిసిబి చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పిఠాపురం ఆర్.ఆర్. బి.హెచ్.ఆర్ ప్రభుత్వ పాఠశాల నందు ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్చుకోవాలని, తద్వారా మీరు చదివిన స్కూలుకి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులని ఒకచోట కలిపే ప్రయత్నం చేసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడంతో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు మధ్య సఖ్యత పెరుగుతుందని, అదేవిధంగా పిఠాపురం పట్టణంలో ఉన్న విద్యార్థులకు పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ అందజేసిన క్రీడ కిట్లును ప్రతి ఒక్కరు వినియోగించుకుని, క్రీడలలో రాణించాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండి ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో... కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, మొగలి అప్పారావు, పిఠాపురం ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బొజ్జ కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ గంగాభవాని, మున్సిపల్ వైస్ చైర్మన్ బుజ్జి, పిఠాపురం జనసేన నాయకులు బి. ఎన్ రాజు, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు కృషి చేస్తున్న ప్రభుత్వం

**– మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పాఠశాల దేవాలయం వంటిదని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించామని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఎవరైతే విద్యార్థి దశలో కష్టపడతారో.. వారు ఎప్పుడు విజయాలు సాధిస్తూ, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు. చిన్నారులకు మంచి భవిష్యత్ అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని, లక్ష్యాల సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. అనంతరం అందరూ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సూరిబాబు., విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.